
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం, మార్చి 6, 2024 పేజీలు 06






## బాలల హక్కులను పరిరక్షించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, మార్చి 5, (ప్రజాజ్యోతి): బాలల హక్కులను అందరూ పరిరక్షించాలని, నేటి బాలలే రేపటి పౌరులు అని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జడ్పి చైర్ పర్సన్ విజయ అధ్యక్షతన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ బాలల రక్షణ చట్టాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిరోధానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు. బడీడు పిల్లలందరూ బడికి వెళ్లేలా చూడాలన్నారు. సమాజంలో

## అర్హులందరికీ గ్యారెంటీ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా
- గ్యారెంటీ పథకాల డాక్యుమెంట్ సేకరణ
- ప్రజాపాలన సేవా కేంద్రాల సాఫ్ట్ వేర్ పై జిల్లా, అడిషనల్ కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా రివ్యూ నిర్వహించిన విద్యుత్ శాఖ కార్యదర్శి, సిజిజి. హెడ్



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి,) మార్చి -05: అర్హులందరికీ ప్రభుత్వ గ్యారెంటీ పథకాల లబ్ధి చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హెడ్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదుపై జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, ప్రజాపాలన సాఫ్ట్ వేర్ ద్వారా లబ్ధిదారుల వివరాల నమోదు, అర్హులకు గ్యారెంటీ పథకాలు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి పలు ఆదేశాలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదే విధంగా మున్సిపాలిటీలలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమం క్రింద క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేశామని, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్

మిగతా 2లో..

## ఎన్నికల నియమావళి పై అదికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**




పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 5:ఎన్నికల నియమావళి పై అదికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., అన్నారు. మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) అధ్యక్షతన రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా, పెద్దపల్లి జిల్లా పరిధిలోని రెవిన్యూ శాఖ, ఎక్సైజ్ శాఖ, రవాణా శాఖల అధికారులు, పోలీస్ అధికారులతో రాబోయే

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

2లో..



## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



జమ్మికుంట, మార్చి5( ప్రజా జ్యోతి): జమ్మికుంట రైల్వే స్టేషన్ లో పట్టాలు దాటే క్రమంలో అయోధ్య స్పెషల్ ట్రైన్ ఢీకొని ..గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందారు.రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం గుర్తు తెలియని వృద్ధుడు సుమారు వయస్సు 60-65 సంవత్సరాలు కాగా జమ్మికుంట రైల్వే స్టేషన్ లో రైలు పట్టాలు దాటేందుకు ప్రయత్నించాడని అన్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు అయోధ్య స్పెషల్ ట్రైన్ ఢీ కొని చనిపోయారు.మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవు.మృతుడు తెలుపు ఫుల్ షర్ట్.. దానిపై నలుపు లైట్ బ్రౌన్ రంగు నిలువు గీతల డిజైన్ ఉంది, బ్లూ గీతల లుంగీ ధరించి ఉన్నారు. మృతదేహాన్ని గవర్నమెంట్ హాస్పిటల్ జమ్మికుంట మార్చురీ రూములో భద్రపరిచినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఏమైనా వివరాలు తెలిసినచో ఫొన్ నంబర్లు 99493 04574, 87126 58604 కు తెలపాలని సూచించారు.

## గోదావరిఖని నుంచి కాళేశ్వరం కు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు :డిపో మేనేజర్ నాగభూషణం



గోదావరిఖని, మార్చి 5 (ప్రజా జ్యోతి)మహాశివరాత్రి జాతర పురస్కరించుకొని గోదావరిఖని ఆర్టిసి డిపో నుంచి కాళేశ్వరం తో పాటు వేలాల జాతరకు ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ యం. నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7, 8, 9 తేదీలలో గోదావరిఖని బస్ స్టేషన్ నుండి కాళేశ్వరానికి ఉదయం 5: 30ని, 6: 30ని, 7:30ని, 11:30ని, మధ్యాహ్నం 12:30ని, 01:30ని కు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.గోదావరిఖని నుండి వేలాల జాతరకు నెల 7,8,9 తేదీలలో 20 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, వేలాల జాతరకు పెద్దలకు రూ.70లు, చిన్న పిల్లలకు రూ.40లు చార్జిగా నిర్ణయించినట్లు చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తునామని, పారిశ్రామిక ప్రాంతం లోని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆ మహా శివుని కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షునిగా తాళ్ల పెల్లి రమేష్ గౌడ్

హుజూరాబాద్/ ప్రజా జ్యోతి :తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షునిగా తాళ్ళపెల్లి రమేష్ గౌడ్ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరిగౌడ్ తెలిపారు. మంగళవారం పట్టణంలో తాళ్ళ పెల్లి రమేష్ గౌడ్ను శాలువతో సన్మానించి నియామక పత్రాన్ని అందించి అభినందనలు తెలిపారు. తెలంగాణ గౌడ సంఘం ఆశయాలను, లక్ష్యాలను, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు, సామాజిక, ఆర్థికంగా, రాజకీయంగా గౌడ కుటుంబాలు ఎదగడానికి కృషి చేయాలని యాదగిరిగౌడ్ సూచించారు. తనపై నమ్మకంతో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుని బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బొనగారి యాదగిరి గౌడ్ కు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల భరత్ గౌడ్ ల కు రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్ళ పెల్లి శ్రీనివాస్ గౌడ్, చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నేరెళ్ళ మ హేందర్ గౌడ్, కంకట హరిష్ గౌడ్, శ్యామ్ గౌడ్, గుర్రం రాజేష్ గౌడ్, పంజాల రేవంత్ గౌడ్, సొల్లు దశరథం, కొత్తూరి జీవన్ కుమార్, రాజు, బొనగాని అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత ప్రతి ఒక్కరి భాధ్యత

**జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ**
**పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు**
**జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు, సంతకాల సేకరణ**






పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి-05: మహిళా సాధికారత ప్రతి ఒక్కరి భాధ్యతగా పని చేయాలని జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలోని ట్రినిటీ డిగ్రీ కళాశాల నందు జిల్లా మహిళా సాధికారత ఆధ్వర్యంలో మహిళా సాధికారతపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా మహిళ సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ,మహిళ సాధికారత సాధించడం ప్రతి ఒక్కరి భాధ్యతని, అందుకు ప్రతి ఒక్క మహిళ తమ వంతు కృషి చేయాలని, మహిళా చట్టాలు, అదే విధంగా మహిళల పైన జరుగుతున్న అన్యాయాలు, బాలికల చదువు, మహిళా సాధికారిత పెంపొందించే అంశంపై ఆమె విద్యార్థినులకు వివరించారు.అదేవిధంగా స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిట్రసి సంధ్య మాట్లాడుతూ, ఆర్థిక అక్షరాస్యతోనే చైతన్యం కలుగుతుందని, వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, బడ్జెట్, పెట్టుబడి వంటి ఆర్థిక నైపుణ్యాలను అర్థం చేసుకొనీ సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థినులకు మహిళలపై వనరులను వెచ్చించండి దేశ పురోగతిని వేగవంతం చేయండి అనే అంశం పైన వ్యాసరచన పోటీలు, సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది.ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో ట్రినిటీ ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపల్ నీతారెడ్డి, అధ్యాపకులు స్వాతి, గీత, రవి, సంజీవ్,విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన అప్పుతిరిగి ఇప్పించాలని ఖని ప్రధాన చౌరస్తాలో మహిళ బైఠాయింపు

**హ్యూమన్ రైట్స్, మహిళా సంఘాలు ఆధ్వర్యంలో దీ**



గోదావరిఖని, మార్చి 5 (ప్రజా జ్యోతి) తాను ఇచ్చిన అప్పు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని అడ్డగుంటపల్లికి చెందిన తీగల మల్లీశ్వరి అనే మహిళ నిరసనకు దిగింది.మంగళవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో బైఠాయించింది. ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ మూడేళ్ల క్రితం స్థానిక అడ్డగుంట పల్లికి చెందిన శ్రావణ్ గౌడ్ అనే వ్యక్తికి రూ.7 లక్షలు అప్పు ఇచ్చినట్లు తెలిపారు. తీసుకున్న అప్పుకు వడ్డీ కూడా ఇవ్వకపోగా కనీసం అసలు అయినా చెల్లించాలని అడిగితె భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వాపోయారు. తాను ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వకపోగా, అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్లినా న్యాయం జరగడం లేదంటూ తన గోడు వెల్లబోసుకుంది. కాగా ఆ మహిళకు న్యాయం చేయాలంటూ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ప్రతినిధి శిరిన్ , కర్నాటి సీతక్క ఆధ్వర్యంలో మహిళా సంఘాలు మద్దతుగా కదిలి వచ్చి దీక్ష చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ మల్లీశ్వరి ,రాజేశం దంపతులు ఇచ్చిన అప్పు డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో సదురు మహిళ కుటుంబం తీవ్ర మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని బాధిత మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సంఘటన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# విద్యార్థులకు యువ ఫౌండేషన్ ప్రోత్సాహకం అభినందనీయ

**10వ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత**



వేములవాడ, మార్చి 5, (ప్రజాజ్యోతి): వేములవాడ రూరల్ మండల పరిధిలో గల 8 ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఈ నెల 18వ తేదీ నుండి జరగబోయే పరీక్షల దృష్ట్యా యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అందజేసినట్లుయువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మారుతి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడానికి యువ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తమ వంతుగా పరీక్ష సామాగ్రిని అందించి, పిల్లలను ఉత్తేజ పరుస్తూ పిల్లలకు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన విలువైన సూచనలు చేస్తున్న యువ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సహకంగా గత 5 సంవత్సరాలనుండి ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్, స్కేల్స్, ఏరేజర్లు, షార్ప్ నర్స్ తదితర సామాగ్రి అందించటం జరిగిందన్నారు. అదేవిదంగా విద్యార్థులకు పరీక్ష పట్ల భయం ఉండకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని, కుటుంబానికి, పాఠశాలకి మంచి పేరు తేవాలని తెలిపారు. ఉన్నత విద్యకు పదవ తరగతి మొదటి మెట్టుగా భావించాలన్నారు. కష్టపడి చదివి భవిష్యత్ లో ఉన్నత స్థితిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యువ ఫౌండేషన్ సభ్యులు రాంకుమార్, ప్రదీప్, వెంకటేష్, ప్రశాంత్, రాహుల్, సంతోష్, హేమంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నెల సరి రోజుల లో వచ్చే సమస్యలు రాకుండా జాగ్రత్తలు

**స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ బోయినపల్లి మాధవి**



గంభీరావుపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) : గంభీరావుపేట మండల కేంద్రంలోనీ ప్రభుత్వ కేజీ టు పీజీ డిగ్రీ కాళాశాలలో విద్యార్థినిలకి గర్భాశయ వ్యవస్థ నిర్మాణం పని చేసే పద్ధతి,నెల సరి రోజుల లో వచ్చే సమస్యలు రాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారించడానికి వ్యాక్సిన్ గురించి అవగాహన రొమ్ము క్యాన్సర్ నీ ముందస్తు గా గుర్తించడానికి తెలుసుకునే పద్దతులు రక్త హీనత గురించి నివారించడానికి పౌష్ఠిక విలువలు ఉన్న ఆహారం గురించి అవగాహన ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ బోయినపల్లి మాధవి గారు కలిగించడం జరిగింది. అనంతరం పిల్లల సందేహాలకు సమాధానం ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ నుంచి డాక్టర్ పరిమల డాక్టర్ మేఘన , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి. విజయలక్ష్మి వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాస్ హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ శ్రీ వల్లీ ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ వాణి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల టీచర్ శ్వేత, జ్యోతి, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం టీమ్ కౌశిక్ ,గీతారెడ్డి మరియు బాలికల పాఠశాల విద్యార్థినిలు డిగ్రీ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో పిఎం ఎస్ హెచ్ ఆర్ ఐ కార్యక్రమం

గంభీరావుపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) : దమ్మన్నపేటలోనీ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల ఈరోజు పిఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా బాలికా సాధికారత సంఘం ని ఏర్పాటు చేశారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట ఎస్సై రామ్మోహన్ విద్యార్థులనీ ఉద్దేశించి పలు అంశాలపైన అవగాహన కల్పించారు.

1. చట్టపరమైన అక్షరాస్యత
2. బాలల హక్కులు
3. బాల్యవివాహాలు
4. బాల కార్మికుల నిషేధం
5. లింగ సమన్వయం మరియు భాగస్వామ్యం
6. సైబర్ క్రైమ్
7. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్
8. మాదకద్రవ్యాల నిర్మూలన ( ఆంటీ డ్రగ్స్)

మొదలైన అంశాల పైన విద్యార్ధిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బొంది. రమేష్, జి.సి.ఈ.సి కన్వీనర్ టి.ప్రభావతి, ఉపాధ్యాయులు సిహెచ్ .నరసింహా రాజు, బి.పావని, వి.సంగీత, బి.చంటిబాబు, కే.మహాలక్ష్మి, జి.హరీష్, బి.సురేందర్, ఎమ్.రేణుక, టి.జగదీశ్వర్, రిజ్వాన్, స్వామి, బాలచందర్, బి.మంజుల, వెంకటేష్, మారుతి, రవి, తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రముఖులకు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలు



వేములవాడ, మార్చి 5, (ప్రజాజ్యోతి): రాజన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ట్రైనీ ఎస్పి రాహుల్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ సీనియర్ సివిల్ జడ్జ్ సట్టు రవీందర్, జూనియర్ సివిల్ జడ్జ్ కే జ్యోతిర్మయిలను రాజన్న ఆలయాధికారులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 7 నుండి 9 వరకు రాజన్న ఆలయంలో వైభవం నిర్వహించే మహాశివరాత్రి జాతరకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్, ఈఓ సిసి ఎడ్ల శివ, సాయి ఉన్నారు.

## వరకట్నం కొరకు వేదిస్తున్న కుటుంబీకులపై కేసు నమోదు

గంభీరావుపేట మార్చ్ 5 (ప్రజా జ్యోతి): కామారెడ్డి జిల్లా బిబిపేటకు చెందిన మీ అందరి స్వర్ణలత ను నవీన్ గత సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్నాడు. ప్రస్తుతం గంభీరావుపేట మండలంలోని రాజేశ్వరరావు కాలనీలో నివాసం ఉంటున్నారు. అయితే తన భర్త అన్న, అక్క మరియు వారి కుమారులు స్వర్ణలతను కట్నం తీసుకురావాలని వేధిస్తున్నారని తన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

# పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దుతాం

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పాఠశాల సందర్శన**





కరీంనగర్, మార్చి 5, (ప్రజాజ్యోతి): చొప్పదండిలోని బాలికల ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి సుందరంగా తీర్చిదిద్దుతామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మంగళవారం చొప్పదండిలోని బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల సమస్యలపై హెచ్ ఎం శ్రీనివాస్ తో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే అసంపూర్తిగా ఉన్న సైన్స్ ల్యాబ్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ఆర్వో ప్లాంటును ఏర్పాటు చేస్తామని చెప్పారు. పాఠశాలలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు రాస్తున్న పరీక్ష తీరును పరిశీలించారు. 9వ తరగతి గదిని కలెక్టర్, ఎమ్మెల్యే సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఆ ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, ఎంపీపీ చిలుక రవీందర్, వైస్ ఎంపీపీ విజయలక్ష్మి, తహసిల్దార్ జక్కని నరేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి పరిశీలన..**

రామడుగులో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. పనులకు సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, కలెక్టర్ పేర్కొన్నారు. ఎంత వ్యయంతో పనులు చేపట్టారు పనుల జాప్యంపై ఆరా తీశారు. త్వరగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తహసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# నేడే రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన ప్రారంభం

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి**
**ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక రైతు వేదికలో ముందస్తుగా వీడియో కాన్ఫరెన్స్ సెట్ ఏర్పాటు**





పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మార్చి -05: మార్చి 6న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ముందస్తుగా ఒక రైతు వేదిక ఎంపిక చేసి అందులో వీడియో కాన్ఫరెన్స్ సెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, పెద్దపల్లి జిల్లాలో ఎంపిక కాబడిన గుండారం, ఎల్కలపల్లి, కాట్నపల్లి రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సెట్ లు ప్రభుత్వం ద్వారా అందించ బడ్డాయని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సెట్ ద్వారా దృశ్య శ్రవణ విధానంతో రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని మార్చి 6న ఉదయం 11 గంటలకు హైదరాబాదు నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సెట్ లు ప్రభుత్వం రైతు వేదికల్లో అమర్చడంతో ప్రతి సీజన్ లో వచ్చే చీడ పీడలు, పోషక లోపాలు, ఇతర జంతు పక్షుల ద్వారా వచ్చే ఇబ్బందులు, రియల్ టైంలో రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా నిపుణుల ద్వారా అవగాహనా కల్పించి నివారణ చర్యలు చేపట్టే లాగా రైతులను ట్రైన్ చేయడం, అలాగే సీజన్ కి ముందస్తుగా నేల తయారీ, అనువైన పంటలు, వాటి రకాలు, విత్తనాల ఎంపిక , విత్తన శుద్ధి, మొదలగు సాంకేతిక జ్ఞానాన్ని అలాగే పంట కోత కాలంలో పంట నిల్వ , వాల్యూ అడీషన్, మార్కెటింగ్ వంటి వాటి పైన వారానికి రెండు సార్లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం రైతులకు సంబంధం ఉన్న అనుబంధ శాఖల వారు కూడా ఉపయోగించుకోవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

# వికలాంగుల అభివృద్ధి కోసం ఐడియా సంస్థ కృషి చేస్తుంది

**ఐడియా సంస్థ సహా వ్యవస్థాపకులు**
**రాహుల్ సరిదేనా**

రిసిల్ల, మార్చి 5, (ప్రజాజ్యోతి): దివ్యాంగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ఐడియా అనే స్వచ్ఛంధ సంస్థ పనిచేస్తుందని ఐడియా సంస్థ సహ వ్యవస్థాపకులు రాహుల్ సరిదేనా అన్నారు. అనంతరం ఐడియా సంస్థ వారిచే సిరిసిల్లలో నిర్వహించిన దివ్యాంగుల కోసం వ్యవస్థాపక అభివృద్ధి కార్యక్రమంలో రాహుల్ సరిదేనా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2030 నాటికి 10 వేల మంది వికలాంగులకు ఉద్యోగ అవకాశాలతో పాటు, 5 వేల మందిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఐడియా సంస్థ పనిచేస్తుందని, ఇప్పటికే 2200 ఉద్యోగాలను ఇచ్చి, 950 మందిని వ్యాపారవేత్తలుగా తయారు చెయ్యడం జరిగిందని రాహుల్ సరిదేనా పేర్కొన్నారు. ఐడియా అనే సంస్థకు మల్లిఖార్జున్ ఐతా వ్యవస్థాపకులుగా ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. వికలాంగులలో ఉన్న శక్తిని చాటడం కోసం సిరిసిల్లలోని సాయి కృష్ణ గార్డెన్ లో వికలాంగులకు వ్యాపార లావాదేవీల గురించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని రాహుల్ తెలిపారు. సిరిసిల్ల జిల్లాలోని 14 మండలాల నుండి వివిధ దివ్యాంగులను 60 మందిని ఎన్నుకున్నామని, ఈ 60 మందికి ఒక్కొక్కరికీ 22 వేల నుండి 25 వేల రూపాయల వరకు వారి వారి ఖాతాలో జమ చేసి వారి వ్యాపారాలకు తోడ్పడుతుందని ఆయన వెల్లడించారు. అదేవిధంగా వికలాంగుల కోసం ఐడియా చేస్తున్న కృషిని సిరిసిల్ల ఎస్పీ అభినందించినట్లు ఐడియా సంస్థ సహ వ్యవస్థాపకులు రాహుల్ సరిదేనా అన్నారు.






# పల్స్ పోలియో విజయవంతం

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మార్చి -05: జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగిందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలో గత 3 రోజులుగా నిర్వహించుచున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని, 62 వేల 700 లక్ష్యానికి గాను 62 వేల 902 మంది ఐదు సంవత్సరంలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశామని , 100.32 శాతం లక్ష్యం సాధించామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# అవాస్తవాలను నమ్మవద్దు

**వాస్తవాలను ప్రజలు త్వరలోనే గ్రహిస్తారు**
**సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

సిరిసిల్ల, మార్చి 5, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొందరు వ్యక్తులు స్వార్థంతో అననీ మాటలను అన్నట్టు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయడంపై కెకె మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాను అనని మాటల్ని అన్నట్టుగా ప్రచారం చేయడం వల్ల మనోభావాలు గాయపడి ఉంటే ఆ మాటలను వెనక్కి తీసుకుంటున్నానని తెలిపారు. వాస్తవాలను త్వరలోనే గ్రహిస్తారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సూర దేవరాజు, యెల్లే లక్ష్మీనారాయణ, గోలి వెంకటరమణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, వెలుమల స్వరూప, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్, బైరినేని రాము పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే



శంకరపట్నం, మార్చ్ 5 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని ముత్తారం గ్రామంలో నూతనంగా నిర్మించిన యాదవ కమ్యూనిటీ హాల్ ని మంగళవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. సంఘం అధ్యక్షుడు మారవేణి రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనను చూసిన ప్రజలు మార్పు కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీని గెలిపించి, ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలకు గాను నాలుగు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యేని, ఎంపీడీవో నల్ల శ్రీవాణిని, గ్రామ కార్యదర్శిని శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ ఎంపిటీసీ మోతే భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి, టిపిసిసి మెంబర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జి బసవయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అరిగే ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు, యాదవ కమిటీ సభ్యులు కటికి రెడ్డి శివప్రసాద్, లింగయ్య, కూనారపు శ్రీనివాస్, గాలి మల్లయ్య, బండ సతీష్, బండి చంద్రయ్య, నాయిని లింగయ్య, మంద ఓదయ్య ,జంగిలి లింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లు ఘనంగా జరిగేలా చూడాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమావేశం**



వేములవాడ, మార్చి 5, (ప్రజాజ్యోతి): మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజన్న ఆలయంలో ఆర్డిఓ రాజేశ్వర్, ఈవో కృష్ణ ప్రసాద్ తో చర్చించారు. మహాశివరాత్రి జాతర మహోత్సవాలు గతంలో కంటే ఘనంగా జరగేలా చూడాలని పలు సూచనలు,సలహాలు అందజేశారు. వారి వెంట ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, గోలి శ్రీనివాస్, ఈఓ సిసి శివ సాయి ఉన్నారు.

## తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయులకు

# 51% ఫిట్ మెంట్ తో కూడిన పిఆర్ సిని అమలు చేయాలి

**గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, పి ఆర్ టి యూ వ్యవస్థాపక అధ్యక్షులు.**



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 5 ( ప్రజా జ్యోతి ) : రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 51% ఫిట్ మెంట్ ఇస్తూ పి ఆర్ సి ని అమలు చేయాలని పి ఆర్ సి చైర్మెన్ యన్ శివశంకర్ కు పి ఆర్ టి యూ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు గార్లపాటి ఉమకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ లతో కలిసి సంఘం తరపున ప్రతిపాదనలు అందజేయడం జరిగింది. ప్రతిపాదనల్లో భాగంగా స్కూల్ అసిస్టెంట్, ఎస్.జి.టీ లకు వేతనంలో ఉన్న వ్యత్యాసాలను తగ్గించాలన్నారు.. నగర, పట్టణ గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు వరుసగా 30%, 24% 18% హౌజ్ రెంట్ అల్లోవాన్స్ ను అమలు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో గురుకులాలు, మోడల్ స్కూల్ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010, 2202 పద్దుల ద్వారా జీతాలు చెల్లించాలని వివరించారు.సర్వ శిక్ష అభియాన్, కె జి బి వి లలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేస్తూ క్యాలెండర్ సంవత్సరమ్ లో 22 కాజువల్ సెలవులు 5 ఆప్షనల్ సెలవులు సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఏజెన్సీ అల్లోవన్స్ ఇవ్వాలని, ఉద్యోగి తల్లి లేదా తండ్రి చనిపోయినప్పుడు కర్మకాండలు నిర్వహించడానికి మానవీయ కోణంలో ఆలోచించి 11 రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాల్సిందిగా ప్రతిపాదించారు. ఉద్యోగి చనిపోయినప్పుడు కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం ఇచ్చేవరకు కనీస వేతనంతో కూడిన జీతం చెల్లించాలి అని కోరడం జరిగింది. మహిళా ఉద్యోగులకు, ఉపాధ్యాయయూ లకు చైల్డ్ కేర్ లీవ్ 90 రోజుల నుండి కనీస 180 రోజులకు పెంచి ఆ సెలవులు సర్వీస్ కాలం లో ఎప్పుడైనా వాడుకొనే వెసులుబాటుకల్పించాలి. సి పి ఎస్ ఉద్యోగులకు డిఏ బకాయిలు 90% నగదు వాయిదా లు కాకుండా ఒకేసారి చెల్లించాలన్నారు. రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు వేతనాలు ప్రతీ నెల జీతాలు అందేవిధంగా చేస్తూ, వారికి కూడా హెల్త్ కార్డ్స్ ఇవ్వాలి అని కోరారు.ఈ పి ఆర్ సి. ప్రతిపాదన లు జగిత్యాల జిల్లా అధ్యక్షులు గాదె నర్సింగరావు,ప్రధాన కార్యదర్శి నరుకుల్ల శ్రీధర్, మోడల్ స్కూల్స్ కన్వీనర్ రాజు జాదవ్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు రాజేంద్ర ప్రసాద్, గుంటుక సురేష్, గురుకుల కన్వీనర్ ఆడి కొమురయ్య, ఖమరుద్దిన్,అస్ఫాఖు హుస్సేన్,పర్శరములు, శ్రీధర్, కొరెడె రమేష్ గారు పి ఆర్ సి కమిటీ కు మా జగిత్యాల జిల్లా తరపున వినతి పత్రాన్ని అందజేసిన పి ఆర్ టి యూ తెలంగాణ రాష్ట్ర శాఖ కు ధన్యవాదాలు తెలియ యజేస్తున్నామన్నారు.

# వేములవాడ ప్రత్యేక దృష్టి సారించాలి

**సిపిఎం పార్టీ నాయకుల విజ్ఞప్తి**

వేములవాడ, మార్చి 5, (ప్రజాజ్యోతి): ఈ నెల 7వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వేములవాడ నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా మంగళవారం సిఐటియు కార్యాలయంలో డివిజన్ సీపీఎం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంతో పాటుపట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సిపిఎం పార్టీ పక్షాన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో వేములవాడ టెంపుల్ కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 100 కోట్లు ఇస్తామని చెప్పి, మాట తప్పడం జరిగిందన్నారు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దేవాలయం నుంచి బ్రిడ్జి వరకు ఇరుకు రోడ్లమీద దృష్టికి కేంద్రీకరించాలని, పెండింగ్లో ఉన్న మరో బ్రిడ్జి నిర్మాణం యుద్ధ ప్రాతిపదిగన చేపట్టాలని అన్నారు. దేవాలయంలో జరుగుతున్న అవకతవకల మీద విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని తెలిపారు. వేములవాడ పట్టణానికి అధిక నిధులు కేటాయించి, దేవాలయం, పట్టణ సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న వేములవాడలో అనాధ ఆశ్రమం ఏర్పాటు చేయాలన్నారు. తిరుపతి తరహాలో ఈ వేములవాడలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏరియాలో మద్యపానం నిషేధించాలన్నారు. ఇల్లు లేని పేదలు చాలామంది ఉన్నారని, కాబట్టి సుమారు 6000, ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు ఎగమాటి ఎల్లారెడ్డి, జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యురాలు జవాజి విమల, ముక్తి కాంతా అశోక్, గురజాల శ్రీధర్, రామంచ అశోక్, మల్లార ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# రాజన్న ఆలయ ఉత్సవ కమిటీ ఏర్పాటు

వేములవాడ, మార్చి 5, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో జరిగే మహాశివరాత్రి జాతర సందర్భంగా రాజన్న ఆలయ ఉత్సవ కమిటీ 23 మంది సభ్యులను నియమిస్తూ దేవాదాయ కమిషనర్ వి అనిల్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. మహాశివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులుగా అనుమల్ల చంద్రం, వడ్డేపల్లి వెంకటరమణ, కే రాజిరెడ్డి, సి విజయ లక్ష్మి, సాగరం వెంకటస్వామి, పాత సత్యలక్ష్మి, కూరగాయల కొమరయ్య, కనికరపు రాకేష్, నాంపల్లి శ్రీనివాస్, పులి రాంబాబు, తూము సంతోష్, వకులాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, సంఘ స్వామి యాదవ్, జగన్మోహన్ రెడ్డి, చేపూరి గంగయ్య, చింతపంటి రామస్వామి, కాయితీ నాగరాజు, తోట్ల అంజయ్య, ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ధర్నా మల్లేశంలను ఎన్నుకున్నారు.

# బెల్ట్ షాపులపై కఠిన వైఖరి అవలంభించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) మార్చి –05: జిల్లాలో ఉన్న మద్యం బెల్ట్ షాపులపై కఠిన వైఖరి అవలంబించాలని, ఎక్సైజ్ అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వెంటనే బెల్ట్ షాపులను మూసివేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన క్యాంపు కార్యాలయంలో బెల్ట్ షాపులు మూసివేయడంపై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అక్రమ మద్యం అమ్మకాల దుకాణాలను గుర్తించి వాటిని వెంటనే మూసివేయాలని, బెల్ట్ షాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసులు బుక్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ప్రభుత్వం అనుమతించిన వైన్ షాపులు, బార్ లలో మాత్రమే మద్యం విక్రయాలు జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్కడ బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలు జరగవద్దని, ప్రతి వైన్ షాప్ కు కేటాయించే మద్యం స్టాక్ వివరాలు నిరంతరం పరిశీలించాలని, బెల్ట్ షాపుల నిర్వాహకుల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



బెల్ట్ షాపుల నిర్మూలన పట్ల అలసత్వం వహిస్తే అధికారులపై సైతం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా బెల్ట్ షాపుల నిర్మూలనకు అధికారులు కృషి చేయాలని, బెల్ట్ షాపుల నిర్మూలనలో అధికారులకు పూర్తిస్థాయి సహకా రం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, ఎక్సైజ్ సీఐలు పెద్దపల్లి –శిరీష, రామగుండం –మంగమ్మ, సుల్తానాబాద్ –గురునాథ్, మంథని –రాకేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### టియుడబ్ల్యూజే ఐజేయు

## నూతన అధ్యక్షుడిగా రాజశేఖర్

**ప్రధాన కార్యదర్శి గా నిమిషకవి రాజేష్**

మల్లాపూర్, మార్చి05,ప్రజాజ్యోతి :మల్లాపూర్ మండల టియుడబ్ల్యూజే (ఐజేయు) నూతన కార్యవర్గాన్ని మంగళ వారం ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా గుగ్గిల్ల రాజశేఖర్, గెలుపొందగా ఉపాధ్యక్షుడు సభావత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా నిమిషకవి రాజేశ్, సలహదారుడు పెంబి మహేందర్, కోశాధికారి బద్దం శ్రీనివాస్ రెడ్డి, సహయ కార్యదర్శి వాసం మధుకర్, ప్రచారకార్యదర్శి సింగిరెడ్డి అశోక్ లను ఐజేయు సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. వీరి ఎన్నికపట్ల పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## ఐటీ శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యటన విజయవంతం చేయండి



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 5 ( ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు చక్కెర కర్మాగార పునరుద్ధరణ కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనమండలి సభ్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ముత్యంపేట చక్కర కర్మాగారానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన పునరుద్ధరణ హామీ పరిశీలన కొరకై బుధవారం ఉదయం 12 గంటలకు వస్తున్న సందర్భంగా చెరుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వారి సూచనలు కమిటీకి నివేదించాలని టిపిసిసి నాయకులు మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో బండలింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోని బాలయ్య, చెరుకు రైతు మల్లేష్ యాదవ్, బాజిరెడ్డి గంగారం, ప్రతాప్ నాయక్ మధు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని

## హస్తగతం చేసుకోవాలి

**మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ**

శంకరపట్నం లో అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపన శంకరపట్నం, మార్చ్ 5(ప్రజాజ్యోతి) శంకరపట్నం మండలంలోని ముత్తారం, గద్దపాక గ్రామా లలో పలు అభివృద్ధి పనులను మంగళవారం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కౌంపల్లి సత్యనారాయణ ప్రారంభించి, శంకుస్థాపన ఇందులో ఇందులో భాగంగా ముత్తారం గ్రామంలో యాదవ సంఘం భవనం, గద్దపాకలో ముస్లింల స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కేశవపట్నంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని, రాష్ట్రంలో పార్టీ గెలుపు కోసం శ్రమించిన విధంగా కరీంనగర్ పార్లమెంటు స్థానాన్ని హస్త గతం చేసుకునేలా పనిచేయాలని , నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు, టిపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి. హిసాముద్దీన్, మండల సీనియర్ నాయకుడు బండారి తిరుపతి, మండలఎస్సీ సెల్ అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మానకొండూరు నియోజకవర్గాన్ని

# అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే నా ధ్యేయం

**కార్యకర్తల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తా**
**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

గన్నేరువరం మార్చ్ 5 (ప్రజా జ్యోతి) : మానకొండూరు నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తన ధ్యేయమని కార్యకర్తల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ అన్నారు.మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం గన్నేరువరం మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. నా గెలుపు కోసం పని చేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు , నాకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదలు తెలియజేసారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో మాన కొండూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తాన్నారు. కార్యకర్తలు ఎవరికీ ఏ ఆపద వచ్చిన ఏ కష్టం వచ్చిన నేను మీకు అందుబాటులో ఉంటాన న్నారు మీకు ఏ అవసరం వచ్చిన నన్ను వచ్చి కలవవచ్చు అని పేర్కొన్నారు. గత ఎన్నికల తర్వాత ఎందరో నాయకులు ఈ నియోజకవర్గంలో పార్టీ వదిలి



వెళ్ళిపోయిన కార్యకర్తలు మిగిలిపోయారన్నారు. ఆ కార్యకర్తలే నన్ను భుజాల మీద మోసి ఈరోజు ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. మీ అందరికి రుణపడి ఎల్లా వేళలా ఉంటానని అన్నారు. గన్నేరువరం మండలంలో నేను గడప గడపకు తిరిగినప్పుడు నాతో నడి చిన కార్యకర్తలను బెదిరింపులకు గురి చేసిన వారు కవ్వంపల్లి సత్యనారాయణ వెంట ఏ లీడర్ లేడు నలుగురు పోరగాళ్ళను వెంట వేసుకొని తిరిగితే ఎమ్మెల్యేగా గెలుస్తాడా అని ఎగతాళి చేసిన కానీ మీరందరు నా వెంట నడిచారని అన్నారు.మన ప్రియతమ నాయకులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో మనం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నాం. ఈ గ్యారంటీలను పేద ప్రజలకు అందించడానికి కూడా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలి అని తెలిపారు.ఈ నెల 11న ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షలు అందించే కార్యక్రమాన్ని కూడా ప్రారంబించుకో బోతున్నాం అన్నారు. మీరు ఏ విధంగా అయితే నన్ను గెలిపించి శాసనసభకు పంపించారో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం మనందరం కష్టపడి పనిచేయాలన్నారు. కేంద్రంలో పదేళ్ళ అధికారంలో ఉన్న బీజేపీ పార్టీవ్యవస్థలను,సంస్థలను నాశనం చేస్తూ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వలను కూలగోడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. ఇక్కడ గెలిచిన పార్లమెంట్ సభ్యుడు కూడా ఏరోజు అభివృద్ధి మీద దృష్టి పెట్టలేదు కేవలం ఎన్నికల ముందు వచ్చి యాత్రలు చేస్తున్నాడన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తీసుకవచ్చిన ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా వచ్చిన నిధులు తప్ప ఇప్పుడు ఉన్న పార్లమెంట్ సభ్యుడు తీసుకవచ్చిన నిధులు ఏమిలేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసిన కాంగ్రెస్ నాయకులకు గ్రామ శాఖ అధ్యక్షులకు గౌరవ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నది ఉన్నది ఊడగొట్టడానికి కాదు

**కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**
**ప్రజా జ్యోతి మర్చి 05 మండల సైదాపూర్ బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరు హాయ్ తను మాట్లాడుతూ తెలంగాణ ను గుజరాత్ మోడల్ చేస్తానని మాట్లాడటం హాస్యస్పదం**

గన్నేరువరం మార్చ్ 5 (ప్రజా జ్యోతి) : గుజరాత్ మోడల్ కు రాహుల్ గాంధీ ఒప్పుకుంటారా ప్రభుత్వ కార్యక్రమాల ప్లెక్సీలలో ఉపముఖ్యమంత్రి ఫొటో ఎందుకు తొలగించారనేది ప్రశ్నార్థకంగా మారిందితెలంగాణ లో గత పదేళ్ళలో ఏం అభివృద్ధి జరగలేదని సీఎం రేవంత్ రెడ్డి చిత్రీకరణ చేస్తున్నరు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు కాళేశ్వరం నీళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుంది. యాసంగి పంటకు ఎఫ్రీల్, మే మాసాల్లో ₹500ల బోనస్ ఇవ్వాలి, వెంటనే ప్రభుత్వం జీవోలు జారీ చేయాలి కరీంనగర్ ను స్మార్ట్ సిటీ జాబితాలో చేర్చి వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశాను కరీంనగర్ కు రైల్వేలైన్ తీసుకొచ్చాను ఐదేళ్లలో బండి సంజయ్ ఎం చేశాడు. బండి సంజయ్ ఎంపీ అయ్యాక ఒక్క నవోదయ పాఠశాల తేలేదు. ఒక్క గుడికి నిధులు తేలేదు ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్ కి పంపిస్తే ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతునవుతా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను గుజరాత్ మోడల్ చేస్తానని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి గుజరాత్ మోడల్ మాటలను రాహుల్ గాంధీ ఒప్పుకుంటారా అని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ గారు అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గములోని సైదాపూర్ బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశం పీర్ల బండ కాడ మాజీ ఎమ్మెల్యే ఓడితేల సతీష్ కుమార్ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ గారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మాటలు చూస్తుంటే మరో ఏక్ నాథ్ షిండే అవుతాడా అనే సందేహం ప్రజల్లో కలుగుతుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల ప్లెక్సీలలో మొన్నటి వరకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫొటో



ఉండేదని ఇప్పుడు ఎందుకు ఫొటో లేదని ప్రశ్నించారు. గత పదేళ్ళలో తెలంగాణ రాష్ట్రంలో ఏం అభివృద్ధి జరగనట్టు సీఎం రేవంత్ రెడ్డి చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చిందని...ఇప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ సాకులు చెబుతోందని అన్నారు. కాంగ్రెస్ మాయమాటలు మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు ఓట్లు వేశారని అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగితే వెంటనే కాఫర్ డ్యాం. నిర్మాణం చేయకుండా రేవంత్ రెడ్డి సర్కారు నిర్లక్ష్యం చేయడంతో చెరువులు, కుంటలు ఎండిపోయి ప్రస్తుత యాసంగి పంటలన్ని ఎండిపోయే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. యాసంగి వరి పంటకు క్వింటాలు కు ₹500ల బోనస్ ఎఫ్రీల్, మే మాసాల్లో ఇవ్వాలని పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాక ముందే రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని పేర్కొన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు చేయడం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ₹2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారని రైతు భరోసా ద్వారా ఎకరాకు₹15వేలు ఇస్తామని చెప్పారని ఇప్పుడు ఇచ్చిన హామీ ఏమైందన్నారు. బండి సంజయ్ ఎంపీ అయ్యాక ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదని అన్నారు. ఐదేళ్లలో ఒక్క నవోదయ పాఠశాల తీసుకురాక పోవడంతో పాటు, ఒక్క గుడికి కూడా నయా పైసా నిధులు తేలేదన్నారు. నేను 2014లో కరీంనగర్ ఎంపీ అయ్యాకనే మనోహరబాద్-కొత్తపల్లి రైల్వే లైన్ తీసుకు రావడం జరిగిందని పేర్కొన్నారు. రాబోయే పార్ల మెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా గెలిపిస్తే ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతునవుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి ,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమవారం రాజయ్య జెడ్పి చైర్ పర్సన్ పేరాల గోపాల్ రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుర్ర కొండయ్య మరణం గౌడ కులస్తులకు తీరని లోటు

**అడవి రేగుంట మాజీ సర్పంచ్ రంగురామా గౌడ్**

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 5 ( ప్రజా జ్యోతి) : బుర్ర కొండయ్య గౌడ్ మరణం తెలంగాణ గౌడ కల్లుగీత వృత్తిదారులకు తీరని లోటని అడవి రేగుంట మాజీ సర్పంచ్, సర్వాయి పాపన్న గీత కార్మిక రాష్ట్ర కార్యదర్శి రంగు రామా గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు బుర్ర కొండయ్య గౌడ్ గీత పనివారల సంగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా గీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమించిన మహా నేత అని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఆయనతో నేను చాలా ఉద్యమాల్లో సమావేశాల్లో పాల్గొన్నానని ఈ సందర్భంగా



ఆయనను గుర్తు చేసుకున్నారు. జేఏసీ తెలంగాణ ఉద్యమంలో మమేకమై పోరాటాలు చేసిన జ్ఞాపకాలు ఉన్నయన్నారు. స్వర్గీయ బుర్ర కొండయ్య గౌడ్ ఆత్మకు శాంతి కలగాలని ఆయన కుటుంబానికి ఈ సందర్భంగా తన ప్రగాఢ సంతాపంతో పాటు , సానుభూతి తెలియజేశారు.